స్వామివారికి పూజలు చేస్తున్న అర్చకులు

బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

మహబూబాబాద్ రూరల్, మార్చి 21 : మండల పరిధిలోని అనంతాద్రి దేవాలయంలో స్వయంభూ జగన్నాథ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రధాన అర్చకుడు గొడవర్తి చక్రాధరాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులను చెల్లించుకున్నారు. శ్రీనివాసాచార్యులు, శ్రవణ్ కుమార్, ఆలయ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలి

- జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్
- పట్టణంలో పోలీసుల కవాతు

మహబూబాబాద్ రూరల్, మార్చి 21 : పార్లమెంట్ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఎమ్మార్వో సెంటర్ నుంచి ఇందిరానగర్, అండర్ బ్రిడ్జి, మదర్ థెరిస్సా సెంటర్, వేణుగోపాల స్వామి ఆలయం మీదు గా కేంద్ర బలగాలతో భారీ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రజలు ధైర్యంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సీ-విజిల్ యాప్‌ను ప్రతి ఒక్క రూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కేంద్ర బలగాలు వచ్చాయని, త్వరలో మరిన్ని బలగాలు వస్తాయని తెలిపారు. ఇప్పటి నుంచే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. జిల్లాలో 1,783 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లోని ప్రజలు ఎలాంటి గొడవలు పెట్టుకోవద్దని, ప్రశాంత వాతావరణంలో ఓటును వినియోగించుకోవాలన్నారు. ఏఎస్పీ చెన్న య్య, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : కేంద్ర బలగాలతో కలిసి ర్యాలీ తీస్తున్న జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్

డోర్నకల్‌లో..

డోర్నకల్ : పార్లమెంట్ ఎన్నికల సం దర్భంగా కేంద్ర పారా మిలటరీ బలగాలతో స్థానిక పోలీసులు గురువారం డోర్నకల్ రైల్వేస్టేషన్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం దాకా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్పీ చెన్నయ్య, డీఎస్పీలు మోహన్, తిరుపతిరావ్, సీఐ ఉపేందర్‌రావు, ఎస్సైలు సంతోష్, తిరుపతి, ఏఎస్సై కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఉక్క పోత.. చీకటి గదులు

- బయ్యారం కస్తూర్బాలో విద్యుత్ లేక విద్యార్థినుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

కరంట్ సౌకర్యం లేని కస్తూర్బా భవనం

బయ్యారం, మార్చి 21 : చీకటి గదులు, ఉక్కపోత తో బయ్యారం కస్తూర్బా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందిప డుతున్నారు. కరంట్ సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారు.సుమారు రూ.2.05 కోట్ల సర్వశిక్షా అభియాన్ నిధులతో అదనపు తరగతి గదులు నిర్మిం చారు. ఈ భవనంలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు 360 మంది విద్యార్థులు చదువుకునేలా సౌకర్యాలు కల్పించారు. అయితే నిర్మాణం పూర్తయి మూడేళ్లవుతున్నా కరంట్ సౌకర్యం లేక భవనం ప్రారంభానికి నోచుకోలేదు. అయితే ఇక్కడి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పాత భవనం సరిపోవడం లేదు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొద్ది రోజులుగా తాత్కాలికంగా నూతన భవనంలోనే తరగతులు నిర్వహిస్తున్నారు. తరగతి గదుల్లో కరెంట్ లేక లైట్లు, ఫ్యాన్లు నడవడం లేదు. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో విద్యార్థులు చీకటి గదుల్లో, ఉక్కపోతతో క్లాసులు వింటున్నారు. కోట్లాది నిధులతో భవనం నిర్మించి, అందుబాటులోకి తేకపోవడంపై విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. నెల రోజుల క్రితం కస్తూర్బాను సంద ర్శించిన కలెక్టర్ అద్వైత్ సింగ్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించినా సమస్య పరిష్కారం కావడం లేదు. ఈ విషయంపై కేజీబీవీ జిల్లా పర్యవేక్షకురాలు విజయకుమారిని వివరణ కోరగా, కాంట్రాక్టర్ పూర్తిస్థాయిలో భవనాన్ని నిర్మించలేదన్నారు. విద్యుత్ కనెక్షన్ కోసం అధికారులకు సమాచారం అందించామని, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

ర్యాలీ తీస్తున్న అటవీ శాఖ అధికారులు

ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం

మహబూబాబాద్ రూరల్, మార్చి 21 : జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో గురువారం ప్రపంచ అటవీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని, మొక్కలు ఉంటేనే భవిష్యత్ తరాలకు ఆహ్లాద వాతావరణం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డీవోలు, డీఆర్‌వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ గ్రామ కాపురస్తులగు శ్రీ/శ్రీమతి అలువల రాంబాబు, తండ్రి: రాజయ్య, నివాసం: పత్తిపాక, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 6269/2021, తేది: 23-03-2021, మహబూబాబాద్ సబ్ రిజిష్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారముతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని సర్వే నెం. 501, విస్తీర్ణం: 800.00 చ.గ.లు సమము 668.90 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: రజాలీపేటకు వెళ్ళు 66 చ.ఫీట్ల రోడ్డు, పడమర: ఇస్లావత్ పన్ని గారి స్థలము, ఉత్తరం: సాధు గారి స్థలము, దక్షిణం: అలువల జోగయ్య గారి స్థలము.
తేది: 21-03-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్-1 వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింద షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని 1). బానోతు అన్నపూర్ణ, W/o : రంగ, వయస్సు : 30 సం||లు, వృత్తి : గృహిణి, నివాసం : మొద్దులగూడెం, కురవి మండలం, వరంగల్ జిల్లా. 2). బానోతు అన్నపూర్ణ, W/o : రంగ, వయస్సు : 30 సం||లు, వృత్తి : గృహిణి, నివాసం : మొద్దులగూడెం, కురవి మండలం, వరంగల్ జిల్లా. 3). బాణోతు మణి, D/o : శ్రీరాం, వయస్సు : 21 సం||లు, వృత్తి : విద్యాభ్యాసం, నివాసం : మొద్దులగూడెం శివారు, జుజూర్‌తండ, కురవి మండలం, వరంగల్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి-1 : గ్రామ పంచాయితీ మహబూబాబాద్, మండలం, మండల పరిషత్తు మహబూబాబాద్, జిల్లా, జిల్లా పరిషత్తు జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రార్ మహబూబాబాద్ పరిధిలో గల మహబూబాబాద్ గ్రామము లోని ఖుష్కీ సర్వే నెం. 374 మింజుమలే ఖాళీ స్థల విస్తీర్ణం 156 చ||గ||ల సమము 130.43 చ||మీ||లు ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు, ఏ వార్డు, ఏ బ్లాకునకు సంబంధించినది కాదు. డాక్యుమెంట్ నెం. 6938/2010 గల ఆస్తికి హద్దులు : తూర్పు : 100 ఫీట్ల పి.డబ్ల్యూ.డి. రోడ్డు, పడమర : అమ్మినవారి (భూక్య కళ్యాణి) గారి స్థలం, ఉత్తరం : అమ్మినవారి (భూక్య కళ్యాణ్) గారి స్థలం, దక్షిణం : బానోతు వెంకట్రాం గారి స్థలం.

షెడ్యూలు ఆస్తి-2 : గ్రామ పంచాయితీ మహబూబాబాద్, మండలం, మండల పరిషత్తు మహబూబాబాద్, జిల్లా, జిల్లా పరిషత్తు జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రార్ మహబూబాబాద్ పరిధిలో గల మహబూబాబాద్ గ్రామము లోని ఖుష్కీ సర్వే నెం. 374 మింజుమలే ఖాళీ స్థల విస్తీర్ణం 433.33 చ||గ||లు సమము 362.32 చ||మీ||లు ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు, ఏ వార్డు, ఏ బ్లాకునకు సంబంధించినది కాదు. డాక్యుమెంట్ నెం. 7421/2009 గల ఆస్తికి హద్దులు : తూర్పు : పి.డబ్ల్యూ.డి. రోడ్డు, పడమర : అమ్మినవారి మిగతా భూమి, ఉత్తరం : భూక్య సాంక్రియా గారి భూమి, దక్షిణం : బానోతు వెంకట్రాం గారి స్థలం.

షెడ్యూలు ఆస్తి-3 : గ్రామ పంచాయితీ మొద్దులగూడెం, మండలం, మండల పరిషత్ కురవి, జిల్లా, జిల్లా పరిషత్, మరియు జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల మొద్దులగూడెం గ్రామములోని వ్యవసాయ ఖుష్కీ సర్వే నెం. 114/A&B మింజుమలే లోని విస్తీర్ణం ఎ.5.00 గుంటలు సమము 2 హెక్టార్లు, డాక్యుమెంట్ నెం. 304/2015 గల ఆస్తికి హద్దులు : తూర్పు : చెన్నయ్య గారి వ్యవసాయ భూమి, పడమర : మెంగు అమరావతి గారికి సంబంధించిన సర్వే నెం. 119లో నుండి పోవు డొంక, ఉత్తరం : బాణోతు అన్నపూర్ణ గారి వ్యవసాయ భూమి, దక్షిణం : చెన్నయ్య గారికి చెందిన బండ్ల బాట.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ఇద్దరు కానిస్టేబుళ్ల దౌర్జన్యం

- ఇసుక లారీ డ్రైవర్ బట్టలు ఊడదీసిన వైనం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

డ్రైవర్‌పై దౌర్జన్యం చేస్తున్న పోలీసులు

కేసముద్రం, మార్చి 21 : ఇసుక తీసుక వచ్చే లారీ డ్రైవర్‌పై ఇద్దరు కానిస్టేబుళ్లు దౌర్జన్యం చేసి బట్టలు ఊడదీసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి.. గోదావరి నుంచి ఇసుక లారీల్లో కేసముద్రానికి వస్తుంది. నిబంధనల ప్రకారం 12 టైర్లు కలిగి ఉన్న లారీలో 27 టన్నులు, 14 టైర్ల లారీలో 29 టన్నులు, 16 టైర్ల లారీలో 40 టన్నుల ఇసుక తీసుకురావాల్సి ఉంటుంది. అయితే, కొంత మంది లారీ డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా లారీలో అధికంగా ఇసుకను తీసుకొస్తుంటారు. దీంతో కొంత మంది కానిస్టేబుళ్లు ఇసుక లారీలను నిలిపి పరిమితికి మించి తీసుకొస్తున్నారనే నెపంతో మామూల్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో వారం క్రితం ఓ ఇసుక లారీ కేసముద్రానికి రాగా, ఇదే సమయంలో ఇద్దరు కానిస్టేబుళ్లు పొట్టి శ్రీరాములు సెంటర్‌లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఇసుక లారీని ఆపాలని చెప్పినా డ్రైవర్ ఆపకుండా వెళ్లాడు. దీంతో కానిస్టేబుళ్లు ఆ లారీని వెంబడించి నిలిపివేసినట్లు తెలిసింది. అనంతరం లారీ డ్రైవర్‌పై కానిస్టేబుళ్లు దౌర్జన్యానికి దిగారు. బట్టలు ఇప్పించి దాడికి పాల్పడ్డారు. ఇదిలా ఉండగా ఓ కానిస్టేబుల్ మహబూబాబాద్‌లో ఇల్లు నిర్మిస్తున్నాడు. సదరు కానిస్టేబుల్ ఆ లారీ డ్రైవర్‌ని ఇసుక పోయాలని అడిగినట్లు సమాచారం. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరుగగా దాడికి పాల్పడినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై ఎస్సై వంశీధర్‌ను వివరణ కోరగా డ్రైవర్‌పై దౌర్జన్యానికి దిగిన విషయం తన దృష్టికి రాగా, విచారణ చేపట్టి పైఅధికారులకు నివేదిక అందించినట్లు తెలిపారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- ఐసీడీఎస్ పీడీ వరలక్ష్మి
- ఘనంగా పోషణ్ పక్వాడా వారోత్సవాలు

బయ్యారం : చిన్నారులకు అన్నప్రాసన్న చేస్తున్న పీడీ వరలక్ష్మి

బయ్యారం, మార్చి 21 : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఐసీడీఎస్ పీడీ వరలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని బాలాజీపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఉప్పలపాడు సెక్టర్ స్థాయి పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. దీన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, అంగన్‌వాడీ సిబ్బంది వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన్న, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్ సర్దార్ బీ, టీచర్లు సరోజ, సునీత, కళావతి పాల్గొన్నారు.

తొర్రూరులో..

తొర్రూరు : డివిజన్ కేంద్రంలో ని అంబేద్కర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని ఒకటో అంగన్‌వాడీ సెంటర్లో పోషణ్ పక్వాడ్ వారోత్సవాలు నిర్వహించారు. తొర్రూ రు సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శోభ పాల్గొని చిరుధాన్యాలు, పాలతో చేసే పదార్థాలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాజసుకన్య, అంగన్‌వాడీ టీచర్లు లలిత, సాంబలక్ష్మి, ఫిరోజా, ప్రమీల, వైద్య సిబ్బంది వెన్నెల, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వావిలాలలో..

నెల్లికుదురు : పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని వావిలాలలో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యస కార్యక్రమాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లేశ్వరి పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం లక్ష్యంగా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. అనంతరం బాల్య వివాహాలు, లింగ వివక్ష, భ్రూణ హత్యల నివారణపై అరుణ అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు ఉషారాణి, విజయ, నాగమణి, పంచాయతీ కార్యదర్శి నాగజ్యోతి, ఏఎన్‌ఎం వసంత, హెచ్‌ఎం కరుణాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★BS ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీలో పనిచేయుటకు చురుకైన రిసెప్షనిస్ట్, బిజినెస్ డెవలపర్స్, అసిస్టెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ (స్త్రీలు/పురుషులు) అర్జెంటుగా కావలెను. VRS వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వబడును. Cell: 7799777394
NTW-321499

HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ|| AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

ఉచిత వైద్య శిబిరం
★మార్చి 22, 23 శుక్ర, శనివారం ఉచితంగా డెంటల్ OP చూడబడును. ఉచితంగా డెంటల్ మందులు ఇవ్వబడును. యోగానంద హాస్పిటల్, DLR గార్డెన్ ప్రక్కన, ములుగు. సెల్: 7901234546.
NTW-322934

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు


నర్సింహులపేటలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానం

నర్సింహులపేట, మార్చి 21 : మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రిపై అవతరించిన శ్రీ పద్మావతీ సహిత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభించనున్నట్లు ఈవో వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. 24న హోమం, 25న రాత్రి 8 గంటలకు శ్రీవారి కల్యాణ మహోత్సవం నిర్వహించేం దుకు ఏర్పాటు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. 26న బలిహరణం, సదస్యం, 27న చక్ర తీర్థం, ఏకాంత సేవలు నిర్వహి స్తామని తెలిపారు. కల్యాణంలో పాల్గొనే భక్తులు రూ.2వేలు చెల్లించాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు. విద్యుత్ సౌకర్యం, వైద్య సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అర్చకులు రామాచార్యులు, దేవస్థాన జూనియర్ అసిస్టెంట్ శేఖర్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడి

దంతాలపల్లి/గార్ల, మార్చి 21 : మండలంలోని రేపోణి గ్రామంలో దంతాలపల్లి పోలీసులు గుడుంబా స్థావరాలపై గురువారం దాడులు ని ర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ ఉర్లుగొండ రాములు వద్ద ఆరు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే, గార్ల మండలం జీవంచిపల్లి ఏరియాలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ధరావత్ రాంబాబు ఇంట్లో సుమారు 11 లీటర్ల గుడుంబా పట్టుబడింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్ తెలిపారు.

'ప్రతి రైలులో సాధారణ బోగీలు ఉండాలి'

మహబూబాబాద్ రూరల్, మార్చి 21 : ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు ఉండాలని సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ కోరారు. ఈ మేరకు కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని గురువారం రజాకార్ చిత్ర యూనిట్‌లోని సినీ నటి అనసూయతో ప్రారంభించారు. అలాగే, దేశ వ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమంలో భాగంగా పోస్టర్లు, బ్యానర్లను ఆవిష్కరించారు.

చరిత్రను చాటిచెప్పే చిత్రమే 'రజాకార్'

- అమరుల త్యాగాలను భావితరాలు స్మరించుకోవాలి
- సంగీత దర్శకుడు భీమ్స్, నటి అనసూర్య
- బయ్యారంలో రజాకార్ చిత్ర యునిట్ సందడి
- అమరుల స్థూపానికి నివాళి

బయ్యారం : మాట్లాడుతున్న చిత్ర సంగీత దర్శకుడు బీమ్స్ , నివాళులర్పిస్తున్న రజాకార్ చిత్ర బృందం

బయ్యారం, మార్చి 21 : తెలంగాణ ప్రజల పోరాట పటిమను చాటి చెప్పే చిత్రమే రజకార్ అని చిత్ర సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో, దర్శకుడు సత్యనారాయణ అన్నారు. తెలంగాణ ప్రాతంలో రాజకార్లు సాగించిన దమనకాండ ఇతివృత్తంగా తెరకెక్కిన రజాకార్ చిత్రం యూనిట్ గురువారం బయ్యారంలో సంద డి చేసింది. మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో అమరుల స్తూపానికి చిత్ర బృందం నివాళులర్పించింది. ఈ సందర్భంగా భీమ్స్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం హైదరాబాద్ రాజ్యంలో ప్రజలపై రజాకార్లు అనేక అకృత్యాలు, హత్యలకు పాల్పడ్డారన్నారు. వారి చర్యలకు వ్యతిరేకంగా తిరుగుబాటు సాగించి అనేక మంది యోధులు వీర మరణం పొందారని తెలిపారు. నేటి తరానికి వారి త్యాగాలు తెలియవని, అమరుల త్యాగాలను కండ్లకు కట్టినట్లు చూపించాలనే రజాకర్ చిత్రం రూపొందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని చూడాలని కోరారు. బయ్యారం బిడ్డనైన తనకు బలగం సినిమాతో సంగీత దర్శకుడిగా దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు వచ్చిందన్నారు. రజాకార్ సినిమా బలగం సినిమా కంటే ఇంకా బలమైనదని, ఈ సినిమా ఆస్కార్ అవార్డును సొంతం చేసుకోవడం ఖాయమని అన్నారు. రజాకార్ సినిమాకు సంగీత దర్శకుడిగా అవకాశం దక్కడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఈ ప్రాంత ప్రజలకు రుణ పడి ఉంటానన్నారు. అనంతరం నటి అనసూర్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో బయ్యారం ముఖ్య భూమిక పోషించిందన్న విషయం తెలిసి, ఈ ప్రాంతానికి వచ్చినట్లు తెలిపారు. మిమ్మల్ని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రజాకార్ సినిమాను ప్రజలు ఆదరించాలని కోరారు. కాగా, చిత్ర యూనిట్ బయ్యారం వస్తున్న విషయాన్ని తెలుసుకున్న పలు గ్రామాల యువకులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. వారికి డప్పు వాయిద్యాలు, పటాకులతో వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిత్రం నిర్మాత నారాయణ రెడ్డి, కవి, నటుడు బయ్యారం వీరన్న, వైద్యులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్‌లో..

మహబూబాబాద్ రూరల్ : పట్టణ కేంద్రంలోని లక్ష్మీ థియేటర్‌ను రజాకార్ చిత్రం యూనిట్ సభ్యులు సందర్శించారు. అనంతరం థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి సినిమాను తిలకించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. థియేటర్ యాజమాన్యం రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్యను పరిష్కరించాలి

కేసముద్రం, మార్చి 21 : వేసవిలో ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే వెంటనే బావులు, బోర్లను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. పైపులైన్ లీకేజీ కాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం పలు గ్రామాల్లోని బోర్లు, బావులను పరిశీలించారు. ఈవోపీఆర్‌డీ ప్రసాద్‌రావు ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

కేసముద్రం, మార్చి 21 : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో పురుషోత్తం సూచించారు. మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులు కచ్చితంగా ఓటు వేసేలా బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, ప్రిన్సిపాల్ స్వప్న, డీపీఎం రాజు, ఏపీఎం రాజ్‌వీర్, సీసీలు వెంకట నారాయణ, అశోక్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

'లంబాడీలకు సముచిత స్థానం కల్పించాలి'

బయ్యారం, మార్చి 21 : కాంగ్రెస్ పార్టీ లంబాడీలకు సముచిత స్థానం కల్పించాలని ఎల్‌హెచ్‌పీఎస్‌ఏ మత్రో వ్యవస్థాపకుడు వాంకుడోత్ మంగిలాల్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లాకవత్ లక్ష్మీ నారాయణ నాయక్ 35 ఏళ్లుగా కాంగ్రెస్‌లో సేవలందిస్తున్నారని, ఆయనకు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించాలని కోరారు. బావుసింగ్, అర్జున్, మహేశ్, వెంకన్న, చింటూ, నవీన్ పాల్గొన్నారు.

కురవి: రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష

పీహెచ్‌సీల ఆకస్మిక తనిఖీ

కురవి/గార్ల, మార్చి 21 : కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు గార్ల మండలంలోని ముల్కనూరు పీహెచ్‌సీని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ సేవలు, డెలివరీ రూం, రికార్డులను పరిశీలించారు. గర్భిణులకు నార్మల్ డెలివరీ ప్రాధాన్యతను వివరించారు. కుష్టు వ్యాధి నివారణకు వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కురవి పీహెచ్‌సీ వైద్యురాలు విరాజిత, సీహెచ్‌వో కృష్ణార్జున్, ఎస్‌వీవో శ్రీనివాస్, ముల్కనూరులో సబ్ యూనిట్ అధికారి వడ్డెబోయిన శ్రీనివాస్, సీహెచ్‌వో శ్రీహరి, సక్కుబాయి, పీడీఎంవో నవీన్, ఎంపీహెచ్‌వో రాధాకృష్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని గుర్తించేందుకు సర్వే

దంతాలపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న సీహెచ్‌వో బాలాజీ

దంతాలపల్లి, మార్చి 21 : కుష్టు వ్యాధిని గుర్తించేందుకు నిర్వహిస్తున్న ఇంటిం టి సర్వే కొనసాగుతోంది. గురువారం సర్వేను మండ ల కేంద్రంలో సీహెచ్‌వో బోడ బాలాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దంతాలపల్లి పీహెచ్‌సీ పరిధిలోని నర్సింహులపేట, దంతాలపల్లి మండలాల్లో ఈ నెల 11 నుంచి నిర్వహిస్తున్న సర్వే 24తో ముగుస్తుందన్నారు. ఇప్పటి వరకు 97 మందికి మచ్చలున్నట్లు అనుమానించినట్లు చెప్పారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సైకిళ్లను పంపిణీ చేస్తున్న క్వారీ జీఎం, మేనేజర్

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

కేసముద్రం, మార్చి 21 : మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన 22 మంది విద్యార్థులకు మిడ్వెస్ట్ క్వారీ ఆధ్వర్యంలో గురువారం సైకిళ్లను పంపిణీ చేశారు. గ్రామం నుంచి కొంత మంది విద్యార్థులు ఉప్పరపల్లి గ్రామంలోని జడ్పీఎస్‌ఎస్‌కు నడిచి వెళుతున్నారు. విషయాన్ని గ్రామానికి చెందిన గంధం భరత్ క్వారీ యాజమాని రాఘవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి, విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంధసిరి సోమన్న, గంధసిరి వెంకన్న, మోడెం రాజు, చీర వెంకన్న, గంధం సంతోష్, క్వారీ జీఎం, మేనేజర్లు వినయ్‌రెడ్డి, సమ్మిరెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎల్లయ్య

దళిత విద్యార్థులకు విదేశీ విద్యా నిధిని ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 21 : దళిత విద్యార్థుల కోసం విదేశీ విద్యానిధిని ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోండ్ర ఎల్లయ్య కోరారు. గురువారం పట్టణ కేంద్రంలోని కేటీఆర్ నగర్ కాలనీ ఎదుట జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కొంత మంది విద్యార్థులకే కాకుండా ప్రతి విద్యార్థి ఉన్నత చదువు చదివేలా పథకాలు రూపొందించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బందీగా అమలయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో పులి శ్రీను, ఉపేందర్, సమ్మయ్య, రాధ, సుధ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్, మార్చి 21 : బీఆర్‌ఎస్ పార్టీ కురవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య మామ చింత కాయల యాదగిరి(60) తోడేళ్లగూ డెంలో బుధ వారం మృతి చెందా రు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. యాదగిరి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట తెలంగాణ ఉద్యమ నాయకులు గుగులోత్ రవి, మాజీ సర్పంచ్ అంజయ్య, మండల కోఆప్షన్ షేక్ లాలుమియా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యలమద్ది మన్మథరావు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.